నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
29 డిసెంబర్
2023
పేజీలు 8
పల్నాడు జిల్లా

- సామాజిక కోణంలో సీట్ల సర్దుబాటు
- ఉమ్మడి జిల్లాలలో కనీసం ఒక సీటు ఇవ్వాలని నిర్ణయం
- స్థానిక సంస్థలలో 75 శాతం పదవులు వారికే కేటాయింపు
- 2024 ఎన్నికల్లో బీసిలకు సీట్లు పెరగనున్నాయా..?
- విప్లవాత్మక మార్పులు వస్తున్న నేపథ్యంలో నిశితంగా గమనం
- అవకాశాలను అందిపుచ్చుకుంటోన్న 'బీసి' యువత
- సామాన్యులను చట్టసభలలో ప్రాతినిధ్యానికి శోధన



# జగన్ బీసీ మార్క్ రాజకీయం

నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

రాజకీయం.. వినటానికి, కనటానికి చాలా సొప్పుగా ఉంటుంది. దాని లోతుల్లోకి వెళితే ధనవంతులకు 'కవచం'లా కనిస్తుంది. ఆధునిక రాజకీయ వ్యవస్థలో ధనవంతులే రాజకీయాలను శాసించే పరిస్థితి ఉందన్న భావన సర్వత్రా వ్యక్తమవు తోంది. స్వాతంత్రం వచ్చిన దగ్గర నుంచి నేటి వరకు బీసీలు పార్టీలకు పల్లకి మోసే బోయిలుగా ఉన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా రాజకీయంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో బీసీల వస్తున్న రాజకీయ మార్పులకు అనుగుణంగా పార్టీలు తమ స్టాండును మార్చుకుంటున్నాయి. దీంతో బీసిలకు స్థానిక పీఠంపై 50 రిజర్వేషన్‌ను ఇచ్చి పదవులను కట్టబెడుతున్నారు. 2021లో జరిగిన స్థానిక ఎన్నికల్లో 50 శాతంకు మించి ప్రధాన పార్టీలు అవకాశం కల్పించిన నేపధ్యంలో బీసిలకు కొంత ఊరట లభించిందని చెప్పవచ్చు. అయితే చట్ట సభలకు వీరికి అవకాశం మృగ్యమైన క్రమంలో 2024 ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్య నివ్వాలన్న డిమాండ్ జనాభాలో 60 శాతం ఓటర్లు ఉన్న క్రమంలో జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ సీట్లను కేటాయించాలన్న డిమాండ్ చేయాలని 3159 బీసీ సంఘాలు గత కొన్నేళ్ళుగా బీసీ నినదిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4776 నామినేటెడ్ పోస్టులకు గాను పదవులను బీసిలకు ఇచ్చిన చరిత్ర సృష్టించారు.

**1983 నుంచి విప్తవాత్మక మార్పులు:**

బడుగులకు రాజకీయ ప్రాధాన్యత 1983 నుంచే ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రాకతో రాజకీయంలో విప్తవాత్మక మార్పులు తీసుకువచ్చారు. పాలన వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకురావాలన్న భావనతో మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు. అప్పటి వరకు పోటీ చేయలేని పరిస్థితిలో ఉన్న బీసి వర్గాలకు మండల వ్యవస్థలో చోటు కల్పించి రాజకీయ బిక్ష పెట్టారు. బీసిలు కూడా రాజకీయంలో తమ స్థానాన్ని పధిలం చేసుకునే దిశగా అడుగులు వేశారు. ఈ నేపథ్యంలో గత రెండు దశాబ్దాలుగా రాజకీయాలలో వస్తున్న మార్పులు బీలకు రాజకీయ పదవులను దగ్గరకు చేర్చిందని చెప్పవచ్చు. రాజకీయాలు మార్పులు సంతరించుకుటున్న క్రమంలో బీసిల ప్రాధాన్యత అధికమయింది. రాజకీయ ఛైతన్యం వస్తున్న కమ్రంలో యువత ఆలోచనలో కూడా మార్పులు వచ్చాయి. ఈనేపథ్యంలో చట్ట సభలలో కూడా అధిక బాగం బీసీలు అడుగు పెట్టాలన్న యోచనలో ఉన్నారు. ఇదిలావుండగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో అప్పటి వరకు వంటింటికే పరిమిత మైన మహిళలు రాజకీయ అరంగ్రేటం చేశారు. ఎంపిటీసీలు, జెడ్‌పిటీసిలు, ఎంపిపిలు, మున్సిఫల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు తదితర పదవవులను అలంకరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 1031 కోర్టు పరిధిలో కొన్ని ఉండగా, కొన్ని మున్సిపాలిటీ శివారు గ్రామాలను మున్సిపాలీటీలో విలీనం అయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లాల పునర్విభజన కారణంగా పల్నాడు జిల్లాలో సుమారు 527 గ్రామ పంచాయితీలు వచ్చాయి. వీటిలో 50శాతం బీసీలకు, అదే విధంగా మహిళకు రిజర్వేషన్ కారణంగా 265 పంచాయితీలు వచ్చాయి. అదే విధంగా 28 ఎంపిపిలు, 28 జెడ్‌పిటీసీలు,

మిగతా 3వ పేజీలో



# పల్నాడు వైసీపీకి బీటలు..!!



"పై కి బిల్డప్.. లోన లొసుగులే"

- నర్సరావుపేట సీటుకోసం ఆధిపత్య రగడ
- గురజాల సీటుపై అధిష్టానం గరం గరం
- మంత్రి అంబటిని మార్చాలని విజయశాయిరెడ్డికి వినతి
- శ్రేణుల్లో బలం ఉన్నా.. నేతల్లో కొరవడిన ఐక్యత
- గ్రామ స్థాయి నుంచే కనిపిస్తోన్న అసంతృప్త రాగాలు
- సమావేశాన్ని నిలిపి వేయాలని ఎమ్మెల్సీ జంగాకు ఆదేశం
- అధిష్టానంకు తలనొప్పిగా పల్నాడు

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

జిల్లా వైసిపికి బీటలు వారాయి. ఒక్కఒక్కటిగా అసంతృప్త రాగాలు వెలుగుచూస్తున్నాయి. ఏడాది క్రితమే 'నేటి దిన పత్రిక సూర్య' వెల్లడించిన విధంగానే వైసిపిలో పరిణామాలు చోటు కుంటున్నాయి. ఒక్క చాన్సు అంటూ ఝుంఝూత మారతంలా దూసుకొచ్చి న వైసిపి అధికారాన్ని కైవశం చేసుకుంది. అధికారం చేపట్టిన నాలుగున్నర ఏళ్ళకే చరిస్మా ను మసక బార్చుకుంది. నవరత్నాల మేనిఫెస్టోతో అన్నీ వర్గాలకు భరోసా నిస్తున్న జగన్ సర్కార్ ఒక వైపు నేతలను మరోవైపు కేడర్‌ను సంతీప్తి పరచలేకపోయిందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లా నేతల మధ్య సమన్వయం లేకపోవడం..మరో వైపు ద్వితీయశ్రేణి నేతల ఆగడాలతో పార్టీ చరిస్మాను కోల్పోతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే రానున్న ఎన్నికలు ప్రతిష్టాత్మంగా జరగనున్న నేపథ్యంలో

మిగతా 3వ పేజీలో





# కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన వీఆర్ఏలు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని కోరుతూ వీఆర్ఏలు గురువారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం అన్ని జిల్లా

మిగతా 3వ పేజీలో



# పేదల నాయకుడు వంగవీటి రంగా

## మంత్రి అంబటి రాంబాబు

**మాచర్ల టౌన్ మేజర్ న్యూస్:** వంగవీటి మోహన్ రంగా పేద ప్రజల నాయకుడని, ఆయన ఎదుగుదలను ఓర్వలేక అప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనను హత్య చేశారని జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మాచర్ల పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో గురువారం వంగవీ మోహన్ రంగా అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగా కాంస్య విగ్రహన్ని మంత్రి అంబటి రాంబాబు ఆవిష్కరణ గావించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అధికారం కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు దిగజారి పోతున్నట్లు విమర్శించారు. కాంగ్రెస్

మిగతా 3వ పేజీలో

## కార్మికుల నిరాహార దీక్ష కు "కన్నా" మద్దతు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ కార్మికుల నిరవధిక దీక్షలో భాగంగా గురువారం సత్తెనపల్లి మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా పురపాలక సంఘం కార్మికుల నిరాహార దీక్ష జరిగింది. వీరికి మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ, సత్తెనపల్లి టి.ఎన్.టి.యు.సి పట్టణ అధ్యక్షులు డోకిన పాపారావు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. అంతేకాకుండా దీక్షలో కూర్చొని ప్రభుత్వం సూదిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కన్నా లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో దయబెట్టారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ మాజీ- చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ తోట అంబిక, సిఐటియు నాయకులు మహేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంది పంట కొనుగోలు పై రైతులకు అవగాహన




దుర్గి,మేజర్‌న్యూస్: కందిపంట కొనుగోలుపై రైతులకు గురువారం పల్నాడు జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ కుర్రిసాయి మార్కొండారెడ్డి అవగాహన కల్పించారు.దుర్గి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రైతు లేనిదే రాజ్యం లేదని భావించి రైతు సంక్షేమము కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే ధ్యేయంతోనే పనిచేస్తున్నాడన్నారు. ప్రతి గ్రామంలో రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకోవచ్చు అని మాచర్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెంకటేశ్వర్లు (పెద్దాబ్బాయి) తెలిపారు.యంపిపి ఏచూరి సునీత సాయి శంకర్ మాట్లాడుతూ రైతు పక్షపాతి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు.అనంతరం రైతు భరోసా డిశంబర్ మాసపత్రికను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో యంపీ డిఓ సమతావాణి దుర్గి మండల వ్యవసాయ అధికారి అమ్మిరెడ్డి,ఎఓ శివప్రసాద్.ఈఓ పిఆర్డి గుప్తా.గ్రామ సర్పంచ్ లు ఎ.ఓ ఆఫీస్ సిబ్బంది పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటం ముద్రించాలి: ఆంధ్ర ఎమ్మార్పీఎస్



నరసరావుపేట, మేజర్‌న్యూస్: ఇండియన్ కరెన్సీ పై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి అన్నారు. గురువారం విజయ రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ అంశాన్ని అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పెట్టాలని డిమాండ్ చేశారు . అలాగే జనవరి నెల 25వ తారీకున గుంటూరులో మేము చేస్తున్న దీక్షకి ప్రతి ఒక్క దళిత సంఘాలు కుల సంఘాలు ప్రజాసంఘాలు అన్ని యూనియన్లు ప్రతి ఒక్క రాజకీయ పార్టీ గుంటూరులో జరిగే దీక్షలో మద్దతు తెలపాలని కాల్వ రవి పిలుపునిచ్చారు. అలాగే మేము 12 సంవత్సరాల నుంచి అంబేద్కర్ చిత్రపటాన్ని భారత కరెన్సీ పై ముద్రించాలనే అంశాన్ని వైసిపి పార్టీ మాకు సపోర్ట్ చేసిందనీ అన్నారు .ఈ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా ఈ హామీని నెరవేర్చకపోవడం అనేది చాలా బాధాకరంగా ఉందని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఈ యొక్క అంశంపై ఎటువంటి మద్దతు తెలియజేయకపోవడం చాలా బాధాకరం అలాగే జనసేన పార్టీ మరియు బిజెపి పార్టీ కూడా మద్దతు ప్రకటించకపోవడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ నరసరావుపేట నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు దొడ్డ ఇంద్ర పూనూరి కృష్ణకుమారి పిడతల రమాదేవి రొంపిచర్ల మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కాల్వ ఏసు పాదం ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# అధికార దర్పమే తప్ప అభివృద్ధి శూన్యం: కొమ్మాలపాటి శ్రీధర్



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: గత నాలుగన్నరేళ్లగా వైకాపా నాయకులు రాష్ట్రంలో అధికార దర్పం తప్ప, అభి వృద్ధి చేసింది శూన్యమని, ఎక్కడ చూసినా అడుగగునా అవినీతి మయ మైందని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఘాటుగా విమర్శించారు. నియోజవర్గంలో పలు గ్రామాలలో ఆయన పర్యటించి వైకాపా ప్రభుత్వం పై తీవ్రంగా ద్వజమెత్తారు. పెదకూరపాడు నియోజవర్గంలో ఏ రహదారి చూసినా గోతుల మయంగా మారిందని రహదా రులు వేయడంలో లేని శ్రద్ధ అక్రమ ఇసుక తవ్వకాలపై మాత్రం పెట్టారని విమ ర్శించారు. కొండల్లా ఉన్న ఇసుకను కరిగించి జేబులు నింపుకుంటున్న నాయకులు ప్రజా అవసరాలమీద మాత్రం దృష్టి పెట్టడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఎన్జీటీ ఆదే శాలను సైతం లెక్క చేయకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు చేసిన చరిత్ర ఈ వైకాపా నాయకులదన్నారు. అవినీతి పునాదులపై పుట్టిన పార్టీలో ఉండి . ఎదుటివారిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధి ఊసే లేకుండా చేసిన నాయకులు ఇప్పుడు ఎన్నికల ముందు హంగామా సృష్టించి గెలుపుకోసం తహతహలాడుతున్నారని ప్రజలు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలన్నారు. నియోజ కర్గంలో అరకొర వేసిన రహదారులు కూడా అవినీతి కారణంగా నాణ్యతా లోపంతో ఉండటం తో మూణ్ణాళ్ల ముచ్చగా మిగిలిపోతు న్నాయని ఆరోపించారు. నెలల వ్యవధిలోనే రహదారులు చిద్రమవుతున్నాయని వీటికి కారణం నాణ్యతా లోపమే కదా అంటూ ప్రశ్నించారు. సంక్షేమం ముసుగులో ప్రజలను ఏమార్చి అవినీ తికి పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. వైకాపా నాయకులకు నియోజవర్గాలలో తిరిగే అర్హత కూడా లేదన్నారు. రాష్ట్రంలో వైకాపా పని అయిపోయిందని ప్రజలు గుర్తించారని అందుకే చంద్ర బాబు నాయకత్వం కావాలని కోరుకుం టున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మళ్లీ ఈ రాష్ట్రం గాడిన పడుతుం దన్నారు. రాష్ట్రం అంధకారమయంలో నుంచి అభివృద్ధి పథంలో అయనించాలంటే చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని రాష్ట్ర ప్రజలందరూ ఆలోచించి తెదేపాను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి చుక్కా చంద్ర పాల్ హాజరై మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత కాంగ్రెస్ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి మాట్లాడుతూ... 1885 వ సంవత్సరం, డిసెంబర్ 28న బ్రిటిష్ జాతీయుడైన ఏ. ఓ.హ్యూమ్ ఆధ్వర్యంలో బొంబాయి లో 7 గురు తో సమావేశం జరిపారన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరపటానికి ప్రజల హక్కులు సాధించటం కోసం కాంగ్రెస్ పార్టీ అనే వేదికను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఆ తర్వాత కాలంలో జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్ర బోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాంటి ఎందరో మహానుభావులు కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించి, భారతదేశానికి స్వతంత్రం సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బొక్క చిన గురు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మలగుంట రామకృష్ణ, కొత్త లక్ష్మయ్య, సీనియర్ నాయకులు షేక్ చాన్ బాషా, షేక్ జలీల్, సేవాదళ్ సిద్దిల మోహన్ రావు, బీసీ సెల్ నాయకులు శంకర్, రాజుపాలెం, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు షేక్ ఆరిఫ్, కోట ఆనంద్, ఆఫీస్ ఇంచార్జి శేఖర్, షేక్ గఫూర్, షేక్ హైదరాలి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుజ్జర్లపూడి కన్న తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీ రావాల్సిందే: కొమ్మాలపాటి మాధవి లత



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అస్తవ్యస్తమైన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్నా, భావితరాల భవిష్యత్తు బాగుండాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సతీమణి మాధవి లత అన్నారు. గురువారం కన్నెగండ్ల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. తెదేపా ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు... రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక ఓట్లతో గెలిపించడం ద్వారా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి బాటలు వేసుకుందాం అన్నారు. వారి వెంట పెద్దకూరపాడు టిడిపి మండల ప్రెసిడెంట్ అర్తి మళ్ల రమేష్, మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, పల్నాడు జిల్లా తెలుగు రైతు కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, పల్నాడు జిల్లా తెలుగుదేశం కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ ముంతాజ్, మరియు మండల నాయకులు మద్దినేని సత్యనారాయణ, కోంద్రు పద్మలత కావూరు సుజాత, గుమ్మడి పుష్పలత, నాదెండ్ల కల్పన, కన్నెగండ్ల గ్రామ సర్పంచ్ కోరంపల్లి వెంకట రామయ్య, టిడిపి శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు మోదుగుల చంద్రశేఖర్, కన్నెగండ్ల టిడిపి గ్రామ ప్రెసిడెంట్ వేదుల పరుపు వీరయ్య, ఉప సర్పంచ్ మద్దిగుంట శివ కోటయ్య, టిడిపి బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ కోరంపల్లి నరేంద్ర బాబు, కోరంపల్లి మల్లయ్య, కోరంపల్లి గురు ప్రసాద్ లు వున్నారు.

## నియోజకవర్గ పర్యటనలో ప్రజా సమస్యలను తెలుసుకుంటాం: నంబూరు వసంతకుమారి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పెదకూరపాడు సభ్యులు నంబూరు శంకర్రావు ముందుకెళ్తున్నారని వారి సతీమణి నంబూరు వసంతకుమారి పేర్కొన్నారు. గురువారం పెదకూరపాడు నియోజకవర్గ టీవీ9 రిపోర్టర్ యడ్లపల్లి మస్తాన్ రావు కుమార్తె కావ్య శ్రీ పుష్పాలంకరణ వేడుకలకు నంబూరు వసంతకుమారి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ వసంత కుమార్ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు నియోజకవర్గ విద్య లక్ష్యంగా ఎమ్మెల్యే శంకర్రావు ముందుకెళ్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. వైకాపా ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం పరితపించే ఎమ్మెల్యే శంకర్రావు ను మరలా గెలిపించుకుంటే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారనటంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పెదకూరపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి: మునుగోటి శ్రీనివాసరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు తహసిల్దారు కార్యాలయం వద్ద గురువారం 17వ రోజు అంగన్వాడీలు తలపెట్టిన సమ్మెకు సంఘీభావంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి వీడి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పెద్దకూరపాడు నియోజకవర్గ అంగన్వాడి హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేదరమెట్ల జ్యోతి సామ్రాజ్యం మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనాలు ఇస్తానని అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరిస్తానని వారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు హామీ ఇచ్చారని, నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్న వైఎస్సార్ ప్రభుత్వం వాగ్దానాల్ని అమలుపరచకుండా అంగన్వాడి బడి తాళాలను సచివాలయ ఉద్యోగస్తుల్ని పంపించి పగలగొట్టడం దొంగలు చేసే పనిగా ఉన్నదని విమర్శించారు. పేద పిల్లలకి గర్భిణీ స్త్రీలకు ఎంతో సేవ చేస్తున్న ఆయాలు అంగన్వాడీలకు పెరుగు తున్న ధరలకు అనుగుణంగా కనీసం 26 వేల రూపాయలు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చి మరియు గ్రాడీయూటీని అమలు చేయాలని తీర్పు ఇచ్చినా రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్ ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్లే గత్యంతరం లేని పరిస్థితులలో సమ్మె బాట పట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేసినప్పుడే ప్రభు త్వాలు దిగివస్తాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల నాయకుడు వంగవీటి రంగా

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నాయకుడిగా ఉన్న వంగవీటి మోహన రంగాను సమస్యల పరిష్కారం కోసం నిరహరదీక్ష చేస్తున్న సమయంలో అప్పటి హోమ్ మంత్రి కోడేల శివప్రసాదు సహకారంతో దారుణంగా హత్య చేశారని, అది నేటి తరం నాయకులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాపు సామాజిక వర్గ ఓట్ల కోసం ఈ రోజు రంగా విగ్రహం చుట్టు తిరిగుతున్నారని ఎద్దేవ చేశారు. ప్రజలు అప్రమత్తం కావాలని, అన్ని సామాజిక వర్గాల అభివృద్ధిని ఆశించే జగన్మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి తేవాలని కోరారు. అనంతరం కాపు సామాజికవర్గ కళ్యాణ మండపానికి భూమి పూజ గావించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎం. ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, నేతలు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, కోమ్మారెడ్డి చలమారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, కౌన్సిలర్ రామిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, జడ్పిటిసి మల్లుస్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించాలని వీఆర్ఏల యూనియన్ సంఘం నిర్ణయించింది. అందులో భాగంగా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వీఆర్ఏలు ముట్టడించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రధాన గేటు వద్ద వీఆర్ఏలను పోలీసులు అడ్డగించారు. దాంతో రోడ్డుపై బైఠాయించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. తరువాత కలెక్టర్ కార్యాలయం లోపలికి అనుమతించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షురు బి సాహెబ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వారం రోజుల్లోనే వీఆర్ఏల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు దాటిపోయిన తర్వాత కూడా వేతనాలు పెంచలేదని అన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 25న వీఆర్ఏల సంఘం చేసిన ఆందోళన ఫలితంగా ప్రతి ఉద్యోగికి రూ .500 డీఏ పెంచుతున్నట్లు ప్రకటించారని అన్నారు. కానీ ముఖ్యమంత్రి వాగ్దానం చేసిన విధంగా ప్రకటనకు సంబంధించి జీవో ఇంతవరకు విడుదల చేయలేదని అన్నారు. దీన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామ సహాయక సేవకులపై మంచి అభిప్రాయం లేదని అర్థం అవుతుందన్నారు. కనీస వేతనాలతో పాటు ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే 2024 జనవరి 5వ తేదీన విజయవాడలో వీఆర్ఏల మహాధర్నకు పిలుపునిస్తామని అన్నారు. అప్పటికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విఆర్ఏలు విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వీఆర్ఏలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### చరిత్ర తిరగ రాసిన నాయకుడు

## ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట చరిత్ర ను తిరగరాసిన నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అని సిపి ద్వితయ శ్రేణి నాయకులు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మొన్న 16,000 మెజార్టీతోను నిన్న 32,000 మెజార్టీతోను రేపు 2024 ఎన్నికలలో 50,000 మెజార్టీతో గెలిపించుకోని హ్యాట్రిక్ కొట్టబోతున్న నాయకుడు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అని నరసరావుపేట నియోజకవర్గం జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. వారు మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలో 2011 నుండి ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఏకైక నాయకుడు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. డాక్టర్ వృత్తిలో ఉంటూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని వైయస్ జగన్ వెంట ఉంటూ 2014లో వైయస్ రాజశేఖర్ రెడ్డి దీవెనలతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో 16,000 మెజార్టీతో గెలుపొందారని అన్నారు. అక్కడ నుండి 2019 ఎన్నికలలో 32,000 మెజార్టీ గెలుపు పొందారని నియోజకవర్గ ప్రజల నమ్మకంతో అతని పై ఉన్న మమకారంతో మంచి మెజార్టీతో గెలిపించుకున్నారని అన్నారు .2024 ఎన్నికలలో మూడవ సారి హ్యాట్రిక్ కొట్టి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి గిఫ్ట్ గా అందిస్తామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాల ప్రతిపాదన తీసుకురాగానే నరసరావుపేటను జిల్లా చేయటానికి ఎంతో కృషి చేసిన నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అందరితో మాట్లాడి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నరసరావుపేట జిల్లా కేంద్రంగా చేసిన ఏకైక నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ స్వామి , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, నరసరావుపేట జడ్పిటిసి చిట్టిబాబు , రొంపిచర్ల ఎంపీపీ గడ్డం వెంకట్రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు వైసీపీకి బీటలు..!!

(మొదటి పేజీ తరువాయి)

అనేక మంది సీటు కోసం ఆధిపత్యాన్ని చలాయిస్తున్నారు. ఇదిలాఌఈవుండగా, ఎన్నికలు దగ్గరపడుతోన్న కొలది పార్టీలో సీటు కోసం బలాబలాలు తారా స్థాయికి చేరుకుంగఓటున్నాయి. పల్నాడు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో నాలుగు నియోజకవర్గాలలో వైసిపికి బీటలు పడుతున్నాయని 'సూర్య' వెల్లడిస్తున్నప్పటికీ వైసిపి నేతలు సరిదిద్దుకోలేకపోయారు. చిన్న పుండు బ్రహ్మారాక్షసి అయినట్లు ఎన్నికలు దగ్గర కొస్తున్న కొలది టిక్కెట్లు అడిగేవారి సంఖ్య అధికమయింది. బలాబలాలు చూపించుకుంటున్నారు. ఇప్పటికే చిలకలూరిపేట విషయంలో ముందు చూపులో ఉన్న పార్టీ అధిష్టానం అక్కడ నుంచి మంత్రి విడదల రజిని తప్పించి గుంటూరు 2కు పంపిన నేపథ్యంలో అక్కడ కాపు వర్గానికి చెందిన మల్లెల రాజేష్ నాయుడును ఇన్‌చార్జీగా వేసింది. నర్సరావుపేట, గురజాల,సత్తెనపల్లి లో సీటు విషయంలో గందరగోళం నెలకొంది. నర్సఆరవుపేట విషయంలో ఆందోళన సిఎం పేచి వరకు చేరటం, మళ్ళీ గురువారం పార్టీ కార్యాలయంలో భౌతిక దాడులు దిగటం జరిగింది. ఇదిలావుండగా, గురజాల రాజకీయం మరో విధంగా ఉంది. మాజీ ఎమ్మెల్యే,ప్రస్తు ఎమ్మెల్సీ జంగా కృష్ణ మూర్తి గత ఆరు మాసాలుగా వ్యూహాత్మకంగా గ్రామాలలో పర్యటిస్తూ టిక్కెట్ కోసం శ్రీనపయత్నాలు చేస్తున్నట్లు చెప్పుకున్నారు. ఈవిషయంలో ఒక సారి అధిష్టానం వద్ద పంచాయితీ జరిగినా ఆయన నాకే టిక్కెట్ కావాలని పట్టు బట్టారు. ఇటీవల మాచవరంలో కూడా బడుగు, బలహీనవర్గాల ఐక్య వేధిక ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈసభలో అనేక అంశాలు వెల్లడించిన నేపథ్యంలో అధిష్టానం కొద్దిగా సీరియస్ అయినట్లు సమాచారం ఉంది. అది సమసిపోక ముందే దాచేపల్లిలో ఎమ్మెల్యే ప్రమేయం లేకుండానే దాచేపల్లి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాలు చేశారు. ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఎలా పెడతారన్న భావన పలువురు నేతల్లో వ్యక్తమయింది. దీంతో కొంద మంది వెళితే ఎలా ఉంటుందో వెళ్ళక పోతే ఎలా ఉంటుందో..న్న సందేహంలో ఉండిపోయారు. ఈనేపథ్యంలో సభ వేదిక మీదకు వచ్చిన జంగా కృష్ణమూర్తి అధిష్టానం సమావేశాన్ని ఆపివేయమని ఆదేశాలు ఆదేశించించదని సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు చెప్పి వెళ్ళిపోయారు. గురజాల, నర్సరావుపేట నియోజకవర్గాల పరిస్థితి ఇలావుండగా, సమసి పోయిందనుకున్న సత్తెనపల్లి నియోజకవర్గం పరిస్థితి మళ్ళీ మొదటికి వచ్చింది. మంత్రి అంబటిని రాంబాబును సత్తెనపల్లి నుంచి తప్పించాలని సుమారు 50 మంది వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ విజయశాయిరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

**లోనంతా లొసుగుల మయం:**

పైకి బలంగా కనిపిస్తున్నప్పటికీ లోలోన అంతా లొసుగులమయంగా ఉందన్న సమాచారం అధిష్టానంకు చేరింది..సర్వేల ఆధారంగా పరిశీలన చేస్తే ఉమ్మడి గుంటూరులో సుమారు 10 నుంచి 12 నియోజకవర్గాలలో పార్టీ పరిస్థితి అంతగా లేదన్న వాదన వినిపిస్తోంది. ముఖ్యంగా పల్నాడులో మరీ ధారుణంగా ఉంది. అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లోకి దూసుకెళ్ళిన వైసిపి ప్రభుత్వం పార్టీ బలోపేతం విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేసిందనటంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈక్రమంలో ఎక్కడ లోపాలు ఉన్నాయో ఇప్పటి నుంచి సరిచేసుకుంటే బాగుంటుందని ,లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు దాపురిస్తాయన్న వాదన విన్పిస్తుంది. జిల్లాలో కేడర్ మధ్య కొద్దోగొప్పో సమన్వయం ఉన్నప్పటికీ నేతల మధ్య సమన్వయం కొరవడి పార్టీకే చేటు తెచ్చే పరిస్థితులు ఉన్నాయి. కాగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలలో జరిపిన సర్వేలలో వచ్చిన రిపోర్టులు చూసిన పార్టీ అధిష్టాన పెద్దలకు దిమ్మతిరికే వాస్తవాలు కన్పిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా ను పరిశీలన చేసిన నేపథ్యంలో గుంటూరు, బాపట్ల నియోజకవర్గాల పరిస్థితిని ప్కన పెడితే పల్నాడు జిల్లాలో భారీ వ్యత్యాసం కన్పిస్తుంది.

**వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్ సున్నిత వార్నింగులు:**

ఎన్నికలు100 రోజులు మాత్రమే ఉన్న నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన ముఖ్యమంత్రి సమీక్షలో అనేక అంశాలపై చర్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ పనితీరుపై నర్మగర్మంగా అందరికీ అర్థమయ్యే టట్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సున్నితమైన వార్నింగ్ ఇచ్చినట్లు గా వ్యాఖ్యానించారు. ఎన్నికలు 100 రోజులు మాత్రమే ఉన్నాయని అందరం సమన్వయం చేసుకుని ముందుకు నడిస్తేనే విజయం సాధిస్తామని చెప్పటంతో నేతలు అలర్టు అయ్యారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాలను మార్చిన జగన్ నియోజక వర్గాలలో ఏం జరుగతుందన్న విషయంపై ఆరా తీసుకున్న ముఖ్యమంత్రి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రీజినల్ కోఆర్డినేటర్లను ఆదేశించినట్లు తెలుస్తోంది. అదే విధంగా జిల్లా ఉన్న అన్నీ నియోజకవర్గాలలో ఉన్న కేడర్‌ను ఛైతన్య పరచాలని ఎవరైనా అసంతీప్తిగా ఉంటే వారితో మాట్లాడాలని సూచించినట్లు తెలుస్తోంది.

**అసంతృప్తికి కారణం ఏమిటీ..ఎక్కడుంది లోపం..?**

ప్రజల సంక్షేమం కోసం లక్షల కోట్లుతో సంక్షేమ పథకాలు అందిస్తుంటే అసంతృప్తి ఎందుకు వస్తుంది..ఎక్కడుందీ లోపం అన్న విషయాలపై వైసిపి అధిష్టానం ఆరా తీస్తున్నట్లు తెలుసోంది. రానున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న తరుణంలో ఇలాంటి అసంతృప్తులు పార్టీ విజయావకాశాలకు ప్రతిబంధకంగా మారుతాయన్న సంకేతాలు వెలువడుతున్నాయి. దీనిని అధిగమించకపోతే పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్న భావనలో వైసిపి అధిష్టానం ఉన్నట్లు తెలుసోంది. క్షేత్రస్థాయిలో పార్టీపై ఎందుకు అసంతృప్తి ఉందన్న రిపోర్టులు తెలయజేస్తున్న తరుణంలో తీసుకోవాల్సిన నిర్ణయాలను కూడా వెంటనే చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులను ఆదేశించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ కేడర్‌లోనే ఎక్కువ అసంతృప్తి ఉందన్న రిపోర్టులు తీసుకున్న అధిష్టానం ముస్ముందు తీసుకోవాల్సిన చర్యలను తీసుకోవాలని కూడా సూచించింది. పార్టీకీ బలం కేడరే నన్న సత్యాన్నా గ్రహించాలని కూడా ఎమ్మెల్యేలకు సూచిస్తూ ఇప్పటి వరకు పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు ఇక నుంచి ఏమి చేయాలన్న విషయాన్ని ఎమ్మెల్యేలు గ్రహించాలని కూడా సూచించినట్లు తెలుసోంది.

# జగన్ బీసీ మార్కు రాజకీయం..!!

(మొదటి పేజీ తరువాయి)

8 ముపాలిటీలలో 4 బిసీలకు కేటాయింపు సుమారు 450 ఎంపిటీసీలు,220 మున్సిఫల్ కౌన్సిలర్లులో సగం వరకు రిజర్వేషన్ల పుణ్యమా అని పదవులు దక్కాయి.

**డబ్బు ఉన్న వ్యక్తులకే సీటు కేటాయిస్తున్న పార్టీలు:**

బీసీలే పార్టీలకు వెన్నెముక అని చెపుతున్న సందర్భములో పార్టీలు వారిని ఎప్పుడూ పల్లకి మోసే బోయిలుగానే చూస్తున్నారన్న భావన వ్యక్తమవుతోంది. బిసీలకు స్థానిక సంస్థల పదవులు అప్పజెబుతోన్న పార్టీలు చట్ట సభలకు మాత్రం రానివ్వడంలేదన్న వాదన విన్పిస్తుంది. ఆధునిక రాజకీయంలో డబ్బే పధ్రాన భూమిక పోషిస్తున్న తరుణంలో బీసిలకు సీట్లు ఇస్తే సీటు దక్కదన్న భావనలో పార్టీలు ఇతర సామాజిక వర్గాలకు సీట్లను కట్టబెడుతున్నాయి. ఈనేపథ్యంలో బీసిలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న సత్యాన్ని బిసి యువత గుర్తించింది. దీంతో చట్ట సభలకు దమాషా ప్రకారంగా సీట్లను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్మోహనరెడ్డి 2024 ఎన్నికల్లో బీసి మార్కు రాజకీయం చేయాలన్న భావనలో ఉన్నట్లు తెలుస్తోంది.కాగా, సామాజిక సమతుల్యంలో భాగంగా వైసిపిలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఒక నియోజవర్గం నుంచి మరొక నాయోజకవర్గానికి అభ్యర్థులను మార్చుతోన్న జగన్ అదే కోణంలో బడుగు వర్గాలను కూడా అవకాశం కల్పిస్తున్నారు. దీంతో అందరు నాకంటే నాకు సీటంటూ ముందుకు దూకుతున్నారు. సీటు కావాలని ఆశిస్తున్న అనేక మందినియోజక వర్గాలలో సీటు కోసం తాపత్రయ పడుతున్నారు. అయితు ఇందులో మచ్చలేని నాయకులకు మాత్రమే అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**2024లో బీసీలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే:**

2019 ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీల కంటే అధికంగా బీసిలకు సీట్లిచ్చిన వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి చట్ట సభలలో బీసీలకు అధికా ప్రాధాన్యత నివ్వాలన్న సంకల్పనాకి శ్రీకారం చుట్టారు. అత్యంత బీదవారిని పార్లమెంటుకు పంపిన ఘనత కూడా జగన్‌కు దక్కుతుంది. అనంతపురం జిల్లా హిందూపురం లోక్‌సభ స్థానానికి బీసి సామాజిక వర్గంలో అతి చిన్న సామాజిక వర్గంగా పేరుపొందినపెరిక కులంకు చెందిన సిఐ గోరంట్ల మాదవ్‌ను ఎంపిక చేసింది. అదే విధంగా అతి సామాన్య మైన ఎస్‌టి కుటుంబానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో పిఈటి టీచరుగా పనిచేస్తున్న గొట్టేటి మాదవి,చిన్న ఫోటో స్టూడియో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న తాటికొండ మండలానికి చెందిన ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన నందిగం సురేష్‌ను పార్లమెంటుకు పంపిన నేపథ్యంలో బడుగు వర్గాలు జగన్‌కు జేజేలు పలికాయి. అదే విధంగా పధ్రాన పార్టీలైన టిడిపి,ఇతర పార్టీలు కూడా బడుగు వర్గాలు చట్ట సభలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న యువత:**

రాజకీయాలలో వచ్చిని అవకాశాన్ని చేజారకుండా బడుగు వర్గఆలకు చెందిన యువత సద్వినియోగం చేసుకుంటుంది. 2001 నుంచి ప్రారంభమైన బీసీల రాజకీయ ప్రాధాన్యను 2007లో కూడా సద్వినియోగం చేసుకున్నారు. అదే విధంగా 2013, 2021లోకూడా అదే జోరును కొనసాగించింది. అయితే ఇదంతా స్థానిక సమరంలోనే సాగింది. ఇక నుంచి చట్ట సభలలో తమ వాణిని వినిపించాలన్న లక్ష్యంతో బిసీ యువత పోటీ చేసేందుకు ఉవ్విళ్ళూరుతోంది. ఇప్పటికే అనేక అంశాలలో నాయకత్వ లక్షణాలను చూపిస్తున్న బీసి యువత ఇక చట్ట సభలకు ఎలా వెళ్ళాలన్న కోణంలో నిశితంగా గమనిస్తున్నట్లు తెలుస్తుంది. కాగా, 2024 ఎన్నికల్లో ఇదే ఆనవాయితీని కొనసాగిస్తే బీసీలు వైసిపిని వీడవన్న భావన వ్యక్తమవుతోంది. అయితే రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రతిత్మాకంగా మరుతోన్న నేపథ్యంలో బీసీలకు అధిక సీట్లు ఇస్తే లాభంగా ఉంటుందా.. నష్టంగా మారనుందా..?అన్న కోణంలో కూడా చర్చ జరుగతోంది. అసలు పార్టీ అనేది అధికారంలో ఉంటే అనేక ఉన్నత పదవులకు బడుగు,బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వవచ్చు అనే కోణంలో కూడా చర్చ జరుగుతోంది.

## ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో పాల్గొన్న రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని తన కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో సమావేశమయ్యారు. పెన్షన్లు, ఆసరా, చేయూత పథకాలపై అధికారులతో సీఎం సమీక్ష జరిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టరేట్లో జరిగిన ఈ సమావేశానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు హాజరయ్యారు.

## 40 వేల రూపాయల విలువైన పుస్తకాలు వితరణ



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:మాచర్ల గ్రంథాలయ సంస్థకు గుంటూరు కృష్ణ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు గ్రూప్ వన్ గ్రూప్ టు సంబంధించి సుమారు 40000 రూపాయల విలువైన పుస్తకాలను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోలిశెట్టి పుల్లారావు సభ్యులు గాదె కిరీటిరెడ్డి ఆయేషా సుల్తానా శ్రీనివాసరావు లకు అందజేశారు.

## వైద్య శిబిరం ప్రారంభించిన ప్రత్తిపాటి



నాదెండ్ల, మేజర్‌న్యూస్:నెక్స్ట్ జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్, కాటూరి మెడికల్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని చందవరం గ్రామంలో గురువారం మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వైద్యం అందించే దిశలో టిడిపి ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకుడు వెంకట్రామిరెడ్డి, టిడిపి మండల పార్టీ నాయకులు బండారుపల్లి సత్యనారాయణ పలువురు పార్టీ నాయకులు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని చనిపోయిన మహిళ



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్ : పిడుగురాళ్ల పట్టణంలోని అంజిరెడ్డి హాస్పటల్ వెనక బజారు లో నివాసం ఉంటున్న షేక్ బి బి జాన్ వైఫ్ ఆఫ్ బాజీ, వయసు 33 వీరికి 6 సంవత్సరాలు గల ఒక పాప ఉన్నది. వీరికి వివాహం జరిగి 8 సంవత్సరాలు అయినది. పాప పుట్టిన తరువాత కుటుంబ కలహాలతో భార్యాభర్తలు విడిపోయినారు. మానసిక వేదనతో గురువారం ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయినది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జనవరి 3 నుంచి నియోజవర్గ స్థాయి ముగ్గుల పోటీలు

◆మొదటి బహుమతి రూ. రెండు లక్షలు ◆10 వేల మందికిపైగా ముగ్గుల పోటీల్లో పాల్గొనే అవకాశం

◆సమిష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : రాష్ట్ర మంత్రి అంబటి



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్ : మన విశిష్టమైన సంస్కృతిని, సాంప్రదాయాలను, గ్రామీణ మహిళల లో ఉన్న నైపుణ్యాలను మెరుగుపరిచేందుకే నియోజవర్గ స్థాయి వైయస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ముప్పాళ్ళ, రాజుపాలెం మండల ముఖ్య నాయకుల ,క్రియాశీ లక కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ పోటీలను గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తు న్నామ న్నారు. ప్రతి ఏడాది మహిళాల నుంచి విశేషమైన ఆదరణలభిస్తుం దన్నారు.

**ముగ్గుల పోటీల నిర్వహణ ఇలా..**

జనవరి 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిలో, జనవరి 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మండల, మున్సిపాలిటీ స్థాయిలో, జనవరి 12న నియోజ కవర్గ స్థాయిలో పెద్దఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలి పారు. 2024 సంక్రాంతి ముగ్గుల పోటీల్లో 10వేల మందికి పైగా పాల్గొనేలా కార్యకర్తలు కృషిచేయాలన్నారు.

**బహుమతులు**

గ్రామస్థాయిలో రూ. 3 వేలు, మండల స్థాయిలో రూ. 25 వేలు, నియోజక వర్గస్థాయిలో రూ. 2 లక్షలు, ద్వితీయబహుమతి గ్రామస్థాయి లో రూ. 2 వేలు, మం డలంలో రూ. 15 వేలు, నియోజకవర్గంలో రూ. 1లక్ష, మూడోబహుమతిగా గ్రామంలో రూ. 1 వెయ్యి, మండలంలో రూ. 10 వేలు, నియోజకవర్గంలో రూ. 50 వేలు, నాలుగోబ హుమతిగా గ్రామ స్థాయి లో రూ. 500లు, మం డలంలో రూ. 5వేలు, నియోజకవ ర్గంలో రూ. 25వేలు, ఐదోబహు మతిని కన్సోలేషన్ రూపంలో ఇస్తామన్నారు.ఎన్నికల వాతావరణ వచ్చిందని ప్రజల్లోకి వెళ్లేందుకు ముగ్గుల పోటీలు ఒక మంచి కార్యక్రమం అని నాయకులందరూ దీని విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు.

పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు ముగ్గుల పోటీల ప్రధాన బాధ్యులు డా.గీతా హాసంతి మాట్లాడుతూ మన నియోజవర్గం జరిగే ముగ్గుల పోటీలకు విశేషమైన ఆదరణ ఉందని ,ఎక్కడా ఈ స్థాయిలో ముగ్గుల పోటీలు జరగటం లేదని వీటిని సద్వి నియోగం చేసుకోవాలని మహిళలకు ఆమె సూచించారు. కార్యక్రమంలో రాజుపాలెం ముప్పాళ్ళ, మండలం పార్టీ అధ్యక్షులు వేపూరి శ్రీనివా సరావు, నక్క శ్రీనివా సరావు, రాజు పాలెం జడ్పిటిసి సభ్యురాలు సునీత రెడ్డి, జెసిఎస్ ఇంచార్జిలు పులిబండ్ల అశోక్, రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, నాయకులు బాసు లింగారెడ్డి, మరి యు సుబ్బారెడ్డి, ఎమ్ జె ఆర్ లింగా రెడ్డి, సిరిగిరి శీను, తోట మోహన్ రావు, యన మాల సింగయ్య, ముగ్గు ల పోటీల భాద్యులు స్వాతి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు



వినుకొండ, మేజర్‌న్యూస్: అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నిర్వహించు ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా స్థానిక అంకాలమ్మపేటలో అంకాలమ్మ తల్లి దేవస్థానం వద్ద నుండి ఏనుగుపాలెం రంగనాయక స్వామి గుడి వద్దకు అక్కడి నుండి ఏడిపి బ్యాంక్ వీధి అమ్మవారి దేవస్థానం వద్దకు ఆలయ మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవమూర్తులతో లక్ష్మీనరసింహస్వామి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ ధనుర్మాసంలో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం గ్రామ అభివృద్ధి గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలాగా స్వామివారి చూపు గ్రామం పై ఉండాలని ఆ స్వామివారి దివ్య ఆశీర్వాదంతో అందరూ కూడా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో లోకకల్యానందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది మహిళలు స్వామివా రికి నిండు బిందెలతో వారు పోసి కొబ్బరికాయలు కొట్టి మంగళహారతులు గడపగడపకు స్వామి వారు వెళ్లడం జరుగుతుంది నేల తాళాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కార్యనిర్వాహక ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి ప్రసన్న వీరాంజనేయులు లోకి రెడ్డి వెంకటరెడ్డి నరసింహారావు సత్యనారాయణ అమ్మవారి అంకాలమ్మ తల్లి భక్త బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తోట రాజారమేష్ కు కౌంటర్ ఇచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులు

**మున్సిపల్ చైర్మన్ రఫాని, వైసీపీ నాయకులు బండారు జయకుమార్**



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్ : రీలీజ్ సినిమాలకు ఫ్లెక్సీలు కట్టుకుని బ్లాక్ టిక్కెట్లు అమ్ముకునే వ్యక్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు గురించి మాట్లాడటం సిగ్గుచేటని మున్సిపల్ చైర్మన్ రఫాని, వైసీపీ నాయకులు బండారు జయకుమార్ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడుపై అవాకులు ఛవాకులు పేల్చిన జనసేన నాయకుడు తోట రాజారమేష్ వ్యాఖ్యలను గురువారం పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు తీవ్రంగా ఖండిం చారు. ఈ సందర్భంగా బండారు జయకుమార్ మాట్లాడుతూ తన అభిమాన నటుడు సినిమా ఫ్లెక్సీలు కట్టాలన్నా, చివరకు అతని బైక్‌లో పెట్రోలు కొట్టించుకోవలన్న పండరీపురం 2వ లైనులో తిరిగి డబ్బులు వసూలు చేసుకునే వ్యక్తి.. వైసీపీ సమన్వయకర్త గురించి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందన్నారు. అతని స్థాయికి మించి మాట్లాడటం తగదన్నారు. ఇక, కులాల మధ్య చిచ్చుపెడుతుంది టీడీపీ నేతలే అని..వైసీపీ వారంతా కలిసి కట్టుగా ఉన్నామని గుర్తుచేశారు. తమ పార్టీ నాయకులు గురించి మాట్లాడే ముందు ఒకసారి ఆత్మంపరిశీలన చేసుకోవాలని హితువుపలికారు. రంగాని హత్యచేయించింది చంద్రబాబే అని మల్లెల రాజేష్ నాయుడు మాట్లాడిన మాట్లల్లో తప్పేముందన్నారు. ఒక కాపు వ్యక్తిగా అది తోట రాజారమేష్ కు తెలియదా అని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ వైసీపీ అధిష్టానం మల్లెల రాజేష్ నాయుడుకి చిలకలూరిపేట సమన్వయకర్తగా ఇవ్వడం టీడీపీ, జనసేన పార్టీ నాయకులు ఓర్చుకోలేక తప్పుడు ప్రచారాలకు తెరలేపారని అన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే వాటిని ఒక్కరు కూడా హర్షించకుండా..లేనిపోని తప్పుడు మాటలను మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే పనులకు శ్రీకారం చుట్టారన్నారు. చిలకలూరిపేటలో ఏ కాపు సోదరుడికి అన్యాయం జరిగిందో నిరూపించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అందజేశామని వెల్లడించారు. ఎవరెన్ని పన్నాగాలు పన్నినా.. 2024లో మరల వైసీపీ జెండా ఏగురవేయడం ఖాయమన్నారు. ఇది టిడిపి, జనసేన పార్టీ నాయకులు రాసిపెట్టుకోవాలని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో వైసీపీ పట్టణ క్లస్టర్ 2 అధ్యక్షులు విడదల కమలేంద్ర , మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు , పట్టణమహిళా అధ్యక్షురాలు యదాల సుజాత, కౌన్సిలర్లు చెమిటి గంటి పార్వతి, తులం సుధాకర్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, నాయకులు రామిశెట్టి శివప్రసాద్, మిరియాల సురేష్, మర్దు, మోషే, బుల్లబ్బాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయంలో కార్యకర్తల ఘర్షణ





నరసరావుపేట, మేజర్‌న్యూస్: వైసీపీ పార్టీ కార్యాలయంలో గురువారం కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. ఇటీవల నరసరావుపేట వైసీపీలో రెండు గ్రూపులు ఏర్పడ్డాయి. ఈ తరుణంలో ఎమ్మెల్యే తరపు గ్రూపు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం జరుగుతున్న సమయంలో మామిడిపాడుకి చెందిన వైసీపీ కార్యకర్త సయ్యద్ హుస్సేన్ ఎమ్మెల్యే తరపు నాయకులతో నన్ను రేషన్ డీలర్ పోస్ట్ నుంచి ఎందుకు తొలగించారని ప్రశ్నించాడు. దాంతో ఇరువురి మధ్య ఘర్షణ నెలకొంది. అతన్ని పార్టీ కార్యాలయం నుంచి బయటకు పంపించివేశారు.

అనంతరం గొడవ సర్దుమనిగినట్లే అనిపించింది. కానీ సాయంత్రానికి హుస్సేన్‌నీ రూరల్ పోలీస్ స్టేషన్‌కి తీసుకొచ్చారు. దాంతో అతనికి సపోర్ట్ చేసే వైసీపీ అసమ్మతి వర్గం నాయకులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీసులతో వాగ్వివాదానికి దిగారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



విజయపురి సౌత్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్‌పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో విజయపురిసౌత్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 1885 డిసెంబరు 28న బొంబాయిలో75 మంది మేధావులతో కాంగ్రెస్‌పార్టీ ప్రారంభించబడిందనీ, నేడు ప్రపంచంలోనే అత్యధిక సభ్యులు ఉన్న రాజకీయ పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఉన్నదని, దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశానికి స్వాతంత్రం వద్దు బ్రిటిష్ వారి పాలన ముద్దు అని చెప్పుకున్న పార్టీ బిజెపి అని, అన్ని రంగాలలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని త్వరలో ఆంధ్రప్రదేశ్లో జరగనున్న ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ పార్టీదేనని రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా 150 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ హామీలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నాగరాజు ప్రతాప్ బాబు శ్రీనివాస రావు కొమ్ము కోటేశ్వరరావు కృష్ణారెడ్డి కిన్నెర అచ్చయ్య నాజర్ వలి గజ్జల చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

## కంది పంట సస్య రక్షణ పై అవగాహన



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్:మండలంలోని మురికిపూడి గ్రామంలో గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కందిపంట సస్య రక్షణపై, కందులు కొనుగోలుపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండల వనరుల కేంద్రం డీడీఏ ఎమ్.శివకుమారి కంది పంటను ఆశిస్తున్నా పురుగుల నిర్మూలన, అధికదిగుబడి పొందే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే క్వింటా 7,000 రూపాయలకు రైతు భరోసా కేంద్రాలలో కందులు కొనుగోలు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. కందులు అమ్మే రైతులు రైతు భరోసా కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పి.మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, సహాయ ధికారులు పాల్గొన్నారు.

## ఫ్రాంక్లిన్ మృతి బాధాకరం: పెన్షనర్స్ సభ్యులు

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజె ఫ్రాంక్లిన్ మృతి బాధాకరమని పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. బుధవారం అనారోగ్యంతో దివంగతులైన పెన్షనర్స్ అసోసియేషన్ మాచర్ల శాఖ ప్రధాన కార్యదర్శి వి జె ఫ్రాంక్లిన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఫ్రాంక్లిన్ మృతి బాధాకరమని పెన్షనర్లకు ఆయన చేసిన సేవలు మరువలేనివని గౌరవాధ్యక్షులు మర్రెడ్డి అన్నారు. జిల్లా సంయుక్త కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడానికి ఫ్రాంక్లిన్ ఎంతో కృషి చేశారని, వారి సేవలు మరువలేనివని పెన్షనర్స్ అసోసియేషన్‌కి వారి లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, పెన్షనర్స్ అసోసియేషన్ ట్రెజరర్ గాలిబ్, సభ్యులు చంద్రయ్య, విజయబాబు, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అంబటి రాంబాబు సమక్షంలో వైసిపిలో చేరికలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 25 కుటుంబాల వారు వైసిపి పార్టీలో గురువారం చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్ల ఆకర్షితులు అవుతున్న వారు వైసిపి పార్టీలోకి వస్తున్నట్లు వివరించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడు గుర్రాలుగా పరుగు పెడుతున్నట్లు వివరించారు.

వెల్దుర్తి మండలం కళ్ళకుంట నుండి, దుర్గి మండలం అడిగోప్పల గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీకి చెందిన కుటుంబాలు వైసిపి పార్టీలో చేరారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, కోమ్మారెడ్డి చలమారెడ్డి, జడ్పిటిసి మల్లు స్వామి, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి:కాంప్లెక్స్ చైర్మన్



చిలకలూరిపేట మేజర్ న్యూస్
పట్టణంలో భారతరత్న ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్ కాంప్లెక్స్ నందు జరిగిన ఒక్కరోజు కాంప్లెక్స్ స్థాయి శిక్షణను ఉద్దేశించిచైర్మన్ జి వి రమణారావు మాట్లాడుతూ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ తప్పక కాంప్లెక్స్ స్థాయిలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో విద్యార్థిలను చేర్పించాలని అన్నారు. బోధన లోసమయ స్ఫూర్తి కలిగి వుండాలి. గ్రోత్ మైండ్సెట్ కలిగి వుండాలి. ప్రతి ఒక్కరూ పాజిటివ్ థింకింగ్ కలిగి ఉండాలని చెప్పారు.ఈ రోజు పాఠ్య ప్రణాళిక తయారీ అంశాలలో 1& 2తరగతుల బోధనలో మెళకువలు, లౌడ్ రీడింగ్. లైబ్రరీ బుక్స్ వినియోగం. రైటింగ్ స్కిల్స్ వివిధ విభాగాల అవగాహన. డిజిటల్ విద్యా బోధన పద్ధతులు అవలంబించడం, ఆట పాటలతో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాలన్నారు.ఆట వస్తువులు ఉపయోగం. ఉపాధ్యాయుల అందరికీ సహిత విద్య అమలు గురించిన అవగాహన కల్పించడం జరిగింది. కాంప్లెక్స్ చైర్మన్ జీ వి రమణారావుసెక్రెటరీ జే హైమవతి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల టీచర్స్ పల్నాడు బాలోత్స వ్ లో అత్యధిక ప్రైజేస్ పొందిన సందర్భంగా అభినందనలు తెలిపారు. రిసోర్స్ పర్సన్‌గా చిలకా.వీరయ్య .ఇంటూరి సునీత,కరిముల్లా. డానియేలు టి కుమారీ. పి.శ్రీనివాసరావు. అక్కయ్య. వెంకటస్వామి బిట్రా నాగేశ్వరరావు బి.విజయరమ. వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గోపిరెడ్డి పై అసమ్మతి పెరిగింది

### డాక్టర్ చదలవాడ అరవింద్

నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై అసమ్మతి పెరిగిందని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. గురువారం నరసరావుపేట పట్టనంలోని స్థానిక 33వ వార్డులోని బరంపేటలో “బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్ర మం నిర్వహించారు.పదేళ్లుగా సాగించిన అరాచ కాలు, అధికారంలో ఉండి కూడా నియోజకవర్గానికి ఏమీ చేయలేని చేతకానితనానికి నేడు కార్యకర్తల తిరుగుబాటు నిలువుటద్దం అన్నారు.ఎమ్మెల్యేగా ప్రజల బాగోగులు పట్టించుకోని వ్యక్తికి ఇంతకు మించిన సత్కారాలు ఏముంటాయన్నారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నుకున్న వారి కన్నీళ్లు తుడవక పోయినా కన్నీటి పాలు చేయకూడదన్న కనీస జ్ఞానం లేని నాయకుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని అన్నారు.

అనంతరం “బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ” పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పంచారు.సూపర్ సిక్స్ పథకాలను చూసే జగన్ రెడ్డి వెన్నులో వణుకు మొదలైంది. ఇప్పుడు నియోజ కవర్గంలో అభ్యర్థి కూడా లేకుండా పోయిందన్నారు. రాష్ట్రానికి జగన్‌రెడ్డి నుండి నియోజకవర్గానికి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పీడను వదిలించేందుకు ప్రజలంతా ఫిక్స్ అయిపోయారన్నారు.త్వరలోనే రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభు త్వం ఏర్పాటవ్వబోతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా షేక్ నాగూర్ బాషా



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా పట్టణానికి చెందిన షేక్ నాగూర్ బాషా ను నియామకం చేసినట్లు నియోజకవర్గ ఇం చార్జ్ అట్లూరి విజయ్ కుమార్ తెలిపారు. స్థానిక యల్.వి.యస్. పంక్షన్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. నాగూర్ బాషా పట్టణా నికి చెందిన ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన వారు మంచి కుటుంబ నేపథ్యం కలిగి ఉండి వారి కుటుంబం ఆదినుండి కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు, కాంగ్రెస్ పార్టీని పట్టణంలో బలోపేతం చేస్తానని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వం లో పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావంతో పట్టణంలో బలోపేతం చేస్తానని నాగూర్ బాషా తెలిపారు.

## రోడ్డు ప్రమాదం ఇరువురికి తీవ్ర గాయాలు





పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: పిడుగురాళ్ల పట్టణంలోని రిజిస్టర్ ఆఫీస్ సమీపంలో రోడ్ ప్రమాదం ఇరువురికి తీవ్ర గాయాలు.పిడుగురాళ్ల నుండి కొండమోడు వైపు వెళ్తుండగా వారికి ఎదురుగా వచ్చినటువంటి ఆర్ జె 27 జి సి -5404 లారీఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలాయ్యా యిక్షతగాత్రులు, న్యూ పిడుగురాళ్ల ఆర్ అండ్ ఆర్. కు చెందిన యువ కులు గా గుర్తించడమైనదని.వారి పేర్లు కుంభ చందు తండ్రి నాగేశ్వరరావు అని ఇతనికి కుడికాలు విరిగినదని. రెండవ వ్యక్తి పమిడికుంట శ్రీకాంత్ తండ్రి కొండలు ఎడమ కాలు, తలకు తీవ్ర గాయా లు అయ్యాయని.ఈ ఘటనలో ఒకరికి పూర్తి గా విరిగిన కాలుసంఘటన స్థలానికి వచ్చిన పోలీస్ సిబ్బంది తెలిపారు లారీ డ్రైవర్ పరారి లో ఉన్నట్లు పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పిడుగురాళ్ల పట్టణంలో 17వ రోజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉత్తరాలు వ్రాశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శాసనసభ్యులకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కు వినతి పత్రం ఇవ్వటానికి వెళితే అంగన్వాడీల పట్ల సిఐటియు నాయకుల పట్ల వ్యవహరించిన తీరు అమానుషం అన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అంగన్వాడీలకు, సిఐటియు నాయకులకు క్షమాపణ చెప్పాలని, క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం మీడియాతో అంగన్వాడీ ఆనందకుమారి మాట్లాడుతూ మాట తప్పను,మడమ తిప్పనని చెప్పిన జగనన్నా అంగన్వాడీలు మీ ఆడ బిడ్డలేకదా అన్యాయం చేస్తారా.అందమైన శుద్ధ అబద్ధాలు చెప్పి అందల మెక్కిన జగన్ అన్నా అధికారం ఇంకా ఎన్నాళ్ళు. ఎన్నికలకు ముందు ఊరూరా తిరిగి వేతనాలను పెంచుతానని మమ్మల్ని ఊరించావు.. ఐదేళ్లు గడిచినా అతి గతి లేదు మా డిమాండ్లును నెర వేర్చమని అడిగి మూకుమ్మడిగా నిరసనలకు దిగితే మీ నోట మాటరాదు ఇదేమి చోద్యం.. ఎలక్షన్ ముందు మా హామీలు భగవద్గీత అని అంటివి, మా వాగ్దానాలు పరిశుద్ధ గ్రంథం అన్నావు, మా మాట తిరుగు లేని ఖురాన్ అని కితాబు నిచ్చావు, ఇపుడు మా కిచ్చిన హామీ లను తక్షణం అమలు చేయమంటే నీళ్ళు నములు తున్నారని అంగన్వాడీ కేంద్రాలలో ఆడప డుచులు అతి తక్కువ జీతాలతో తల్లీ బిడ్డలకు అలుపెరుగక సేవ లంది స్తున్న చిరుద్యోగులం.. సేవలు లేకుండా దోవన పోయే దానయ్యలకు హాయిగా వేలాది కోట్లు తాయిలాలు అందిస్తున్నావు. మా ఆందోళనలను తీవ్రంగా ఉధృతం చేస్తాం ..! పల్నాడు మహిళా శక్తి ఏమిటో,మీకు తెలిసే లా చేసి చూపుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ డి శాంతమణి, షేక్ హజర, బుజ్జి, కవిత, శివరంజని, వెంకటరమణ, లక్ష్మీ, జయశ్రీ, శాంతి కుమారి, సరస్వతి, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఆర్థిక భరోసానిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : నియోజ కవర్గంలోని ముప్పాళ్ళ, నకరికల్లు మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు రూ. 3లక్షల 75 వేల విలువైన చెక్కులను అంబటి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పేదవర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ఆరోగ్యశ్రీ తోడ్పాటు అందిస్తుందని, ఆరోగ్యశ్రీ జాబితాలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని ఆయన వివరించారు. బాధితుల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.లక్కరాజుగార్లపాడు చెందిన గోపిదేసి సరోజినీకి రూ.3 లక్షలు , చల్లగుండ్ల గ్రామానికి చెందిన గోపు సామ్రాజ్యం కు రూ. 1లక్ష 30 వేలు,రూపెన గుంట గ్రామానికి చెందిన మేడా శ్రీనివాసరావుకు రూ.65 వేలు, పెదమక్కెన గ్రామానికి చెందిన వంశీకృష్ణకు రూ. 1లక్ష 80 వేలు, పట్టణానికి చెందిన పగడాల విజయలక్ష్మి కి రూ. 1లక్ష 70 వేల చెక్కులను అందించారు. కార్యక్రమములో రాజుపాలెం జడ్పిటిసి సభ్యురాలు దొంతిరెడ్డి సునీత రెడ్డి ,మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, రాజుపాలెం మండలం నాయకులు తోట మోహన్ రావు, గోపిదేసి శివయ్య పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి:ముప్పాళ్ళ



వినుకొండ, మేజర్‌న్యూస్: అంగన్వాడీలపై వినుకొ ండ ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తించడం దుర్మా లాడడాన్ని ఖండిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. అంగన్వాడి యూనియన్ ల రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు రాష్ట్రంలో ఉన్న 175 మంది ఎమ్మెల్యేలకు వారి సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం చాలా ఆందోళనకరంగా జరిగిం దని వినతి పత్రం తీసుకోవలసిన ఒక శాసనస భ్యుడిగా ఇంత గందరగోళం చేయటం మహిళల పట్ల ఇంత అమానుషంగా ప్రవర్తించడం బాధించ దగిన విషయం అన్నారు. స్వయానా ఎమ్మెల్యే అంగన్వాడీలను అచ్చట ఉన్న ఏఐటియుసి, సిఐటియు నాయకులను దుర్భాషలాడి పోలీసుల తో, తన పార్టీ కార్యకర్తలతో మహిళలను భయభ్రాంతులకు గురి చేయటాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వడానికి ఇంటి వద్ద కు వెళ్లినపుడు ఆ వినతి పత్రం తీసుకొని వినతిపత్రం లోని విషయాలను ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తానని అంగన్వాడీ మహిళలకు చెప్పి ఉంటే ఇంత గొడవ జరిగేది కాదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటనలు ఒక శాసనసభ్యులుగా ఆయనకు తగదని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ ప్రజా సంఘాల నాయకులను దుర్భాషలాడటం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అఖిల పక్ష సమావేశం జరుగుతుండగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు సమావేశంలో ఉన్న టిడిపి నాయకులు షమీంఖాన్ కు ఫోన్ అక్కడ జరుగుతున్న అఖిలపక్ష సమావేశంలో తీసుకునే నిర్ణయాలను తెలుగుదేశం పార్టీ సంపూర్ణంగా బలపరుస్తుందని స్థానిక శాసనసభ్యులు అంగన్వాడీల పట్ల వామపక్ష నాయకుల పట్ల వ్యవహరించిన తీరు నోటి దురుసుతనాన్ని తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతును తెలియజేశారు. దీక్ష శిబిరం వద్ద జరిగిన అఖిలపక్ష సమావేశంలో టిడిపి నాయకులు షమీంఖాన్, పెమ్మ సాని నాగేశ్వరరావు జనసేన నిశంకర శ్రీనివాసరావు, ఉషారాణి, కాంగ్రెస్ అట్లూరి విజయకుమార్, ఆర్మే నాయుడు, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, సిఐటియు నాయకులు కే హనుమంత్ రెడ్డి, రైతు సంఘం గోపాలరావు, న్యాయవాది సి హెచ్ ఎల్ ఎన్ మూర్తి, న్యాయవాది రామకోటేశ్వరరావు, గోనుగుంట్ల హనుమంతరావు, సంద్రపాటి సైదా, బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, మేడం రమేష్, ఎంఐఎం నాయకులు షేక్ బాజీ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు చిదంబరం, ఫిరోజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలపై దాడిని ఖండించిన జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు



వినుకొండ, మేజర్‌న్యూస్ : సమాన పనికి– సమాన వేతనం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్య కర్తలు, హెల్పర్లు 17 రోజులుగా సమ్మె చేస్తున్నా రు. ఈ నేపథ్యంలో 16వ రోజు అయిన బుధ వారం రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రాలను అందించే కార్యక్రమం నిర్వహించేందుకు పిలుపునివ్వడంతో అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు ,ప్రజాసంఘాలతో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ ర్యాలీగా బయలుదేరి శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు గృహం వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడు కార్యాలయంలో లేని కారణంగా ప్రజాసం ఘాల నాయకులతో పాటు అంగన్వాడీలు రోడ్డుపై బైఠాయించారు. మూడు గంటల అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు తననివాసానికి వెళ్లేం దుకు వచ్చారు. అంగన్వాడీల సమస్యలను వివరిస్తూ వినతి పత్రం ఇచ్చేందుకు ప్రజాసంఘాల నాయకులతో పాటు అంగన్వాడీలు ప్రయత్నిం చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దురుసుగా ప్రవర్తిస్తూ వివిధ ప్రజా సంఘాల నాయ కులను, అంగన్వాడి లను పరుష పదజాలంతో దూషిస్తూ వారిపై దాడికి చేసేందుకు తన అను చరులకు పురమాయించారు. ఈ ఘటనలో ఓ దళిత అంగన్వాడీ కార్యకర్త ఎలిజిబెత్ ను గొంతు పట్టుకొని నొక్కడం, అడ్డొచ్చిన మరో ముస్లిం మైనారిటీ అంగన్వాడి హెల్పర్ షేక్ కరీమున్ని కు పక్కకు నెట్టి వేయడంతో గాయాలయ్యాయి. జరిగిన ఈ హఠాత్ పరిమాణానికి పోలీసులు ఇరువర్గాలను బుజ్జగించి పంపించి వేశారు. ముస్లిం మైనారిటీ మహిళ అయినా షేక్. కరీమున్నీ, దళిత మహిళ ఎలిజిబెత్ పై జరిగిన దాడిని ఖండించిన తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి పొట్లపాడు సాయిబా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు పై చర్యలు తీసుకోవాలని జరిగిన ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి మహిళలపై దాడి చేసిన నిందితులను పట్టుకొని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దళిత, ముస్లిం మహిళలపై జరిగిన దాడిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రజాసంఘాలు, ముస్లిం మైనారిటీ సంఘాలు, దళిత సంఘాలు, అన్ని కుల సంఘా లు, మేధావులు ముక్తకంఠంగా ఖండిం చాలని నిందితులపై కఠిన చర్యలు తీసుకునేం తవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ నాయకులు తెలుగు యువత షేక్. జానీ , సోషల్ మీడియా ఫారుక్ టీఎన్ఎస్ ఎఫ్ పట్టణ అధ్యక్షుడు ఖాజా పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తాం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు వంగిపరపు చంద్రకళ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమ్మె శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటి యు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అధ్యక్ష త వహించారు. మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారా యణ సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలి పారు. అంగన్వాడీలు కోరుతున్న కోరికలు న్యాయ మైనవే కానీ, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కన్నా అన్నారు. మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటామని చెప్పారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, నాయకులు పోట్ల ఆంజనేయులు, తోట అంబికా, తురక మేరీ గ్రేస్, చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు అనుముల వీరబ్రహ్మం, డివైఎఫ్ఐ నాయకులు జడ రాజ్ కుమార్ పాల్గొని మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు.




- జపాన్ రాజధాని టోక్యోలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్-2023లో భారత విద్యార్థులు మూడు స్వర్ణం, రెండు రజత పతకాలు సాధించారు.
- ఉత్తర ఆఫ్రికా దేశమైన అల్జీరియా బ్రిక్స్ కూటమిలో తమకు సభ్యత్వం కల్పించాలని కోరుతున్నది.
- సహచర ఎంపీతో వివాహేతర సంబంధం బయట పడటంతో భారత సంతతికి చెందిన సింగపూర్ ఎంపీ లియోన్ పెరేరా తన పదవికి రాజీనామా చేశారు.
- క్యూఎస్ బెస్ట్ స్టూడెంట్ సిటీస్ సర్వే ప్రకారం ఉన్నత విద్యాభ్యాసం కోసం విద్యార్థులకు ప్రపంచంలో అత్యంత ఉత్తమమైన నగరంగా బ్రిటన్ రాజధాని లండన్ నిలిచింది. జపాన్ రాజధాని టోక్యో రెండో స్థానంలో నిలువగా, దక్షిణకొరియా రాజధాని సియోల్ మూడో స్థానం దక్కించుకున్నది.
- ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌గా సింగపూర్ పాస్‌పోర్ట్ నిలిచింది. ఈ దేశ ప్రజలు వీసా లేకుండానే 192 దేశాలకు వెళ్లవచ్చు. 57 దేశాలకు ప్రయాణించే వీలు కల్పిస్తున్న భారత వీసా 80వ స్థానంలో నిలిచింది.
- భవిష్యత్తులో ఆహార కొరత లేకుండా చూసేందుకు విదేశాలకు బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతులను నిషేధిస్తూ భారతదేశం తీసుకున్న నిర్ణయం అమెరికాలో గందరగోళానికి దారితీసింది. ఈ నిర్ణయం వల్ల చాలా దేశాల్లో బియ్యం సంక్షోభం ఏర్పడింది. అమెరికాతోపాటు పలు దేశాల్లోని బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. భారత్ నుంచి నెలకు సగటున 6 వేల మెట్రిక్ టన్నుల బియ్యం యూఎస్ఏకు ఎగుమతి అవుతుంది. తెలుగు రాష్ట్రాల నుంచే 4 వేల మెట్రిక్ టన్నులు ఎగుమతి అవుతుంది
- ప్రముఖ మైక్రోబ్లాగింగ్ సంస్థ ట్విట్టర్ లోగో మారింది. ఇప్పటి వరకు ట్విట్టర్‌కు పక్షి లోగో ఉండగా ఆ పక్షిని తొలగించి 'ఎక్స్' లోగోను పెట్టారు.
- జపాన్‌లోని చిబాలో జరిగిన 64వ అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో బెంగళూరు విద్యార్థి అతుల్(17) గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు.
- పశ్చిమ మధ్య పసిఫిక్ సముద్రంలోని ద్వీప దేశమైన తువాలు సముద్ర మట్టం బాగా పెరుగుతుండటంతో కొద్ది కాలానికి నీట మునిగి అదృశ్యం అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.
- నేల, నీరు, బురద, రాళ్లలోనూ దూసుకెళ్లే సరికొత్త ఆల్ టెరైన్ వెహికిల్ (ఏటీవీ)ని ఫిన్లాండ్ కంపెనీ అభివృద్ధి చేసింది. 18 చక్రాలు ఉండే ఈ ఏటీవీకి 'ఫ్లయింగ్ ఐబ్రో' అని పేరు పెట్టారు
- బెంగళూరుకు చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, జపాన్‌లోని నీల్‌గాత యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు హిమాలయాల్లో పురాతన సముద్ర అవశేషాలను కనుగొన్నారు.
- గ్లోబల్ ఇండెక్స్ 2050 నాటికి ప్రపంచలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల దేశాలలో చైనా, అమెరికా తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. మూడో స్థానాన్ని భారత్ దక్కించుకుంది. 2027-28 నాటికే భారత్ అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ఎస్‌బీఐ ఎకోరాప్ సర్వే తెలిపింది.
- తోషాఖానా (కానుకల ఖజానా) అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ పార్టీ చీఫ్ ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష పడింది.
- 12.3 బిలియన్ల మైళ్ల దూరంలో ఉన్న వోయేజర్2 స్పేస్‌క్రాఫ్ట్‌కు మళ్లీ సిగ్నల్స్ అందాయి. జూలైలో ఆ స్పేస్‌క్రాఫ్ట్‌తో నాసాకు లింక్ తెగిపోయింది
- మయన్మార్ పౌరనేత ఆంగ్ సాన్ సూకీకి విముక్తి లభించింది. ఆమెకు సైనిక ప్రభుత్వం క్షమాభిక్ష కల్పించింది. కానీ ఆమెను హౌజ్ అరెస్టులో ఉంచనున్నట్లు తెలుస్తోంది. 2021లో సూకీని సైన్యం అదుపులోకి తీసుకుంది.
- పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై పాక్ ఎన్నికల సంఘం ఐదేళ్ల పాటు ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించింది. తోషాఖానా అవినీతి కేసులో కోర్టు ఇమ్రాన్‌ఖానును దోషిగా తేల్చి, మూడేళ్ల శిక్ష విధించిన నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకొన్నది.
- ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించిన ప్రముఖ సైన్స్ ఫిక్షన్ రచయిత దిమిత్రి అలెక్సీవిచ్ గ్లుఖోవ్‌స్కీకి రష్యా కోర్టు జైలు శిక్ష విధించింది.
- చంద్రుడిపైకి రష్యా మళ్లీ రాకెట్ ప్రయోగం చేపట్టింది. దక్షిణ ధ్రువమే లక్ష్యంగా 'లునా -25' అనే స్పేస్‌క్రాఫ్ట్‌ను ప్రయోగించింది.
- సుమారు 50 ఏళ్ల తర్వాత రష్యా చేపట్టిన మూన్ మిషన్ ఫెయిల్ అయ్యింది.
- ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం నిల్వలు ఉన్న దేశంగా గుర్తింపు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు దక్కింది. భారత దేశం 794.62 టన్నుల బంగారం నిల్వలతో 9వ స్తానంలో ఉంది.
- దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఈనెల 22 నుంచి 24 వరకు జరగనున్న బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్రమోడీ, చైనా అధ్యక్షుడు షీజిన్‌పింగ్ మరోసారి భేటీకాబోతున్నారు.
- పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల ఆ దేశ జాతీయ అసెంబ్లీని రద్దు చేసిన నేపథ్యంలో ఆపద్ధర్మ ప్రధానిగా బలూచిస్థాన్‌కు చెందిన ఇండిపెండెంట్ సెనేటర్ అన్వర్ ఉల్ హాక్ కాకర్‌ను నియమించారు.
- సెప్టెంబర్ 9 నుంచి 10 వరకు ఢిల్లీలో జీ-20 సమ్మిట్ నిర్వహిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సహా పలు దేశాధినేతలు ఈ సదస్సుకు హాజరవుతున్నారు.



- మహామేధావి, గొప్ప గణిత శాస్త్రవేత్త సీఆర్ రావు కన్నుమూశారు. స్టాటిస్టిక్స్‌లో ఎన్నో సిద్ధాంతాలను అభివృద్ధి చేసిన ఆయన 102 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచారు.
- పురుషుల్లో ఉండే 'వై'క్రోమోజోమ్‌కు చెందిన సంపూర్ణ జన్యుక్రమాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. పురుషుల్లో వంధ్యత్వంతో పాటు ఇతర ఆరోగ్య కారణాలకు చెందిన లోపాలను ఆ సీక్వెన్సింగ్ ద్వారా తెలుసుకోనున్నారు.
- ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు మద్దతుగా పోరాడిన కిరాయి సైన్యం 'వాగ్నర్ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్ విమాన ప్రమాదంలో మరణించాడు.
- బ్రిక్స్ గ్రూప్‌లో మరో ఆరు దేశాలు చేరనున్నాయి. అర్జెంటీనా, ఈజిప్ట్, యూఏఈ, ఇరాన్, సౌదీ అరేబియా, ఇథియోపియాలకు సభ్యత్వం ఇవ్వాలని దక్షిణాఫ్రికాలో జరిగిన సదస్సులో సభ్య దేశాలు నిర్ణయించాయి. 2024జనవరి నుంచి నూతన దేశాలకు సభ్యత్వం లభిస్తుంది.
- వివాదాస్పద చైనా 'స్టాండర్డ్ మ్యాప్-2023'ను భారత్‌తో పాటు పిలిప్పీన్స్, బ్రూనై, మలేషియా, తైవాన్ తదితర దేశాలు ఖండించాయి. భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్, లడాఖ్ ప్రాంతాలను తమ దేశంలోనే ఉన్నట్లు చైనా తన మ్యాప్‌లో చూపించింది. దీంతో పాటు మరికొన్ని దేశాల భాగాలను తమ భూభాగంగా చిత్రీకరించింది. దక్షిణ చైనా సముద్ర భూభాగాన్ని కూడా చైనా తమ మ్యాప్‌లో పొందుపరచగా దీన్ని వియత్నాం ఖండించింది. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో చైనా విస్తరణను గుర్తించడం లేదని పిలి ప్పీన్స్ తెలిపింది. మలేషియా కూడా దీనిని తీవ్రంగా వ్యతిరేకిం చింది. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో 80 శాతం తమదే అని చైనా తన కొత్త మ్యాప్‌లో పేర్కొనగా, ఆ ప్రాంతంలో తమ జలాలు కూడా ఉన్నట్లు పిలిప్పీన్స్, బ్రూనై,మలేషియా, తైవాన్ దేశాలు పేర్కొంటున్నాయి.



- స్పెయిన్‌లో ఏటా ఆగస్టు నెల చివరి బుధవారం నాడు 'లా టొమాటినా' పేరుతో జరుపుకునే టమాటా ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు.
- సింగపూర్ దేశ తొమ్మిదో అధ్యక్షుడిగా భారత సంతతి వ్యక్తి, ఆర్థికవేత్త థర్మన్ షణ్ముగరత్నం ఎన్నికయ్యారు.
- శాస్త్రవేత్తలు మొట్టమొదటిసారిగా ఆక్సిజన్-28 ఐసోటోప్‌ను గుర్తించారు. ఈ ఆక్సిజన్-28 ఐసోటోప్ 20 న్యూట్రాన్‌లను, ఎనిమిది ప్రోటాన్‌లను కలిగి ఉంటుంది. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న ఆక్సిజన్ రకాల్లో ఇది పరిమాణంలో పెద్దదిగా చెప్పవచ్చు.
- గాబన్ దేశంలో అధ్యక్షుడిని పదవీచ్యుడిని చేసి సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకున్నది.
- అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో కుల వివక్ష వ్యతిరేక బిల్లును తెచ్చారు.
- ఎమ్మర్సన్ మంగాగ్వా వరుసగా రెండోసారి జింబాబ్వే అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
- ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరంగా భారత దేశ రాజధాని ఢిల్లీ నిలిచింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన వార్షిక సగటు కాలుష్య పరిమితి (5 మైక్రో గ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) కంటే ఢిల్లీలో కాలుష్యం చాలా అధికంగా ఉన్నట్టు యూనివర్సిటీ ఆఫ్ షికాగో ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ (ఏక్యూఎల్ఐ) స్పష్టం చేసింది.
- 2023-24 ఆర్థికసంవత్సరంలో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి రేటు 7.8%గా నమోదైంది. గత త్రైమాసికంలో 6.1% వృద్ధి రేటు నమోదైంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలన్నీ భారత్ వైపు చూస్తుండటమే దీనికి కారణం. గత కొంత కాలం నుంచి చైనా గడ్డు పరిస్తితులను ఎదుర్కొంటోంది. వృద్ధి, రికార్డు స్థాయిలో యువత నిరుద్యోగం, తక్కువ విదేశీ పెట్టుబడులు, బలహీన ఎగుమతులు లాంటి సమస్యలతో సతమతమవుతోంది. ఈ క్రమంలో భారత వృద్ధి రేటు పెరిగింది.
- భారత్ అధ్యక్షతన జరుగుతున్న జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశంలో ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20లో శాశ్వత సభ్యత్వం కల్పించారు. ఈ సందర్భంగా ఆఫ్రికన్ యూనియన్ అధినేత అజాలీ అసొమనీని శాశ్వత సభ్యులకు కేటాయించిన కుర్చీలో కూర్చోబెట్టారు.
- చంద్రుడిపైకి ల్యాండర్ మిషన్ విజయవంతంగా ప్రయోగించినందుకు జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీని ఇస్రో గురువారం అభినందించింది.
- చంద్రుడిపై దక్షిణ ధ్రువానికి 600 కిలోమీటర్ల దూరంలో విక్రమ్ ల్యాండైంది. ఆ ల్యాండింగ్ సైట్‌కు చెందిన ఫోటోలను నాసా రిలీజ్ చేసింది.
- దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 9, 10 తేదీల్లో జీ-20 సదస్సును నిర్వహించారు. ఈసమావేశాలకు ప్రపంచ దేశాలకు చెందిన అధినేతలు భారత్‌కు తరలి వచ్చారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునక్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో,



ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జపాన్ ప్రధాని ఫిమియో కిషిడా, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, దక్షిణ కొరియా అధ్యక్షుడు సహా 20 దేశాల అధ్యక్షులు, ప్రధానులు సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి చేరుకున్నారు.

- ఇజ్రాయెల్ శాస్త్రవేత్తలు స్త్రీ, పురుషుల కలయికతో సంబంధం లేకుండానే పిండాన్ని సృష్టించారు. రెహొవొత్‌లోని వీజ్‌మన్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ సైన్స్‌కు చెందిన పరిశో ధకుల బృందం ఈ విప్లవాత్మక ఆవిష్కరణ చేసింది. మనిషి మూలకణాన్ని ఉపయోగించి అచ్చంమానవ పిండాన్ని పోలిన ఆకారాన్ని వారు సృష్టించారు.
- రొటేషన్ పద్ధతిలో జీ20కి అధ్యక్షత వహించే క్రమంలో 2024 సమావేశాలకు బ్రెజిల్, 2025లో దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ క్రమంలో 2026 సమావేశాలకు అమెరికా నేతృత్వం వహించాల్సి ఉంది.
- భారత్, మిడిల్ ఈస్ట్, యూరోప్ మధ్య వాణిజ్య సంబంధాలను పెంపొందిం చేందుకు కనెక్టివిటీ కారిడార్‌ను ప్రపంచ నేతలు ప్రారంభించారు. ఢిల్లీలో జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశంలో ఈ మేరకు చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.
- జీ20 ఈ ఏడాది సదస్సు థీమ్‌గా ఒక భూమి, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్‌ను ప్రతిబింబించే వసుధైక కుటుంబ భావనను ఎంచుకున్నారు. సదస్సు చివరి రోజు అధ్యక్ష అధికార దండాన్ని ప్రధాని నరేంద్ర మోదీ బ్రెజిల్ అధ్యక్షుడికి అంద చేశారు.
- ప్రఖ్యాత టైమ్ మ్యాగ్‌జైన్ రూపొందించిన టాప్ 100 ఎమర్జింగ్ లీడర్స్ జాబితాలో భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తోపాటు మరో ఇద్దరు భారతీయులు చోటు దక్కించుకున్నారు.
- ప్రపంచంలోనే అత్యంత పొడవైన కుక్క గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న గ్రేట్ డేన్ కుక్క జ్యూస్ మరణించింది.గ్రేట్ డేన్ 1.046 మీటర్ల (3 అడుగుల 5.18 అంగుళాలు) పొడవు ఉండేది.
- 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్' సాఫ్ట్‌వేర్ రూపకర్తల్లో ఒకరైన డెన్నిస్‌ఆస్టిన్(76) అమెరికాలో కన్నుమూశారు.
- కెనడాలోని ఖలిస్థాన్ అనుకూల అంశాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలన్న భారత్ పిలుపు పట్ల ఆ దేశ ప్రభుత్వం ఉదాసీనత కారణంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి.
- పశ్చిమ బెంగాల్లోని శాంతినికేతన్, కర్ణాటకలోని బేలూర్, హళేబీడ్, సోమనాథ్పురాలోని 'హొయసల' దేవాలయాలను ప్రపంచవారసత్వ కట్టడాల జాబితాలోకి చేర్చినట్లు యునెస్కో వెల్లడించింది. సౌదీ అరేబియాలో జరుగుతోన్న 45వ వరల్డ్ హెరి టేజ్ కమిటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో భారత్ నుంచి ఈ జాబితాలో వారసత్వ గుర్తింపు పొందిన ప్రదేశాల సంఖ్య 42కి చేరింది.
- ఆధునికయుగంలో భారత్ వెలుపలనిర్మితమైన ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేవాలయం అక్టోబరు 8న అమెరికాలోని న్యూజెర్సీలో ప్రారంభం కానుంది.
- అంతరిక్షంలో రెండు దశాబ్దాలకు పైగా వ్యోమగాములకు సేవలందిస్తున్న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)ను కూల్చేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) నిర్ణయించింది. 2031 నాటికి దీన్ని కూల్చివేయాలని నిర్ణయించారు ఐఎస్ఎస్‌ను న్యూజిలాండ్, సౌత్ అమెరికా మధ్యలో ఉన్న పసిఫిక్ మహా సముద్ర జలాల్లోని శాటిలైట్ శ్మశానవాటికగా పిలిచే పాయింట్ నిమో వద్ద కూల్చివేస్తారు.
- భారత్‌లో దౌత్యపరమైన కార్యకలాపాలను నిలిపివేస్తున్నామని అఫ్ఘానిస్థాన్ రాయబార కార్యాలయం ప్రకటించింది.
- ఇస్రో ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 శాటిలైట్ భూ కక్ష్యలను పూర్తి చేసుకొని, భూ ట్రాన్స్‌ఫర్ కక్ష్యలోకి ప్రవేశించి, భూ ఉపరితలం నుంచి 9.2 లక్షల కిలోమీటర్ల దూరంలోని భూ ప్రభావ గోళాన్ని దాటి సూర్యుడి వైపు ప్రయాణిస్తోంది.
- ప్రముఖ భారతీయ ఆధ్యాత్మిక గురువులు శ్రీశ్రీ రవిశంకర్, ఆచార్య లోకేశ్ ముని ప్రపంచశాంతి, కోసం గొప్ప కృషి చేస్తున్నట్లు అమెరికన్ కాంగ్రెస్ ప్రశంసించింది. వాషింగ్టన్ డీసీలోని నేషనల్ మాల్‌లో 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ఆధ్వర్యంలో జరుగుతున్న నాలుగో ప్రపంచ సాంస్కృతిక ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ప్రత్యక్షంగా దాదాపు 10 లక్షల మంది వీక్షించినట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రకటించింది.

## హ్యాండ్ రైటింగ్ పోటీలో సాయి వికాస్ విద్యార్థుల ప్రతిభ




చిలకలూరిపేట, మేజర్ న్యూస్: నేషనల్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో నవంబర్ 6వ తేదీన జాతీయ స్థాయి చేతి వ్రాత పోటీ నిర్వహించబడింది. దానిలో జాతీయస్థాయిలో 27,000మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో రాష్ట్రస్థాయిలో మొదటి ఐదు ర్యాంకులు (టీనా, హాసిని, అభిజ్ఞ, తేజస్విని రెడ్డి, దక్షితా మహి) పట్టణానికి చెందిన స్థానిక సాయి వికాస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు కైవసం చేసుకున్నారు. కాగా గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో చేతివ్రాతలో విద్యార్థినీ విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దిన హ్యాండ్ రైటింగ్ కోఆర్డినేటర్స్ టి.అమరేష్‌ని, స్రవంతిని స్కూల్ డైరెక్టర్ ఎన్.వీరాస్వామి, ప్రధానోపాధ్యాయులు ఎం.సాయిబాబు అభినందించి ప్రశంసాపత్రాలను, బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వున్నారు.

## మెగా డీఎస్సీ విడుదల కోసం ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేత



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను మెగా డిఎస్సి ద్వారా భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని కోరారు. ఈ మేరకు విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ గురువారం ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ ఈ విషయమై జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో నిరుద్యోగులకు హామీ ఇవ్వడం జరిగిందనీ, రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదనీ, వేలకు వేలు కోచింగ్ సెంటర్లకు ఫీజులు చెల్లిస్తూ, తల్లిదండ్రులకు భారమవుతూ డీఎస్సీ కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని వాపోయారు. కొందరైతే, చాలీచాలని జీతాలతో ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్నారన్నారు. మర్రి రాజశేఖర్‌కి వినతిపత్రాన్ని అందచేయగా, ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారని సుభాని తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఐ వై.ఎఫ్. నాయకులు మల్లికార్జున్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్లతో సీఎం జగన్ సమీక్ష

### పలు కీలక ఆదేశాలు జారీ - నరసరావుపేట నుంచి పాల్గొన్న కలెక్టర్ శివశంకర్ ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట మేజర్ న్యూస్: గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమావేశమయ్యారు. పెన్షన్లు, ఆసరా, చేయూత పథకాలపై సీఎం సమీక్ష జరిపారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై కలెక్టర్లకు సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు. వచ్చే ఏడాది మొదటి రెండు నెలల్లో జరగనున్న కార్యక్రమాలపై సమీక్షించారు. జనవరిలో 3, ఫిబ్రవరి నెలలో 1, మొత్తంగా నాలుగు ప్రధానమైన కార్యక్రమాలు నిర్వహించనున్నామని సీఎం తెలిపారు. ఆ ప్రోగ్రామ్స్ లో ఎక్కడా కూడా చిన్న పొరపాటు లేకుండా చూసుకోవాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు. ప్రతి కార్యక్రమానికి ప్రీ లాంచ్, లాంచ్, పోస్ట్ లాంచ్ అనేవి ఉంటాయని, వాటిని సక్రమంగా నడిచేలా కలెక్టర్లు షెడ్యూల్ చేసుకోవాలని సీఎం తెలిపారు. జనవరి నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తున్నామని ఆయన తెలిపారు. విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం రాకముందు ఎన్నికలకు 2 నెలల ముందు వరకూ పెన్షన్ కేవలం రూ.1000 మాత్రమే ఇచ్చేవారని, వైఎస్సాఆర్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2,250 లు చేశామని సీఎం తెలిపారు. ఇప్పుడు రూ.3 వేల వరకూ పెంచుకుంటూ వచ్చామని పేర్కొన్నారు. అలానే గత ప్రభుత్వం నెలకు రూ.400 కోట్లు మాత్రమే సగటున పెన్షన్ల కోసం ఖర్చు చేసే వారని, ఇప్పుడు నెలకు రూ.1950 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఈ ప్రభుత్వం రాక ముందు పెన్షన్ల సంఖ్య 39 లక్షలు ఉండేదని, ఇప్పుడు 66 లక్షలు ఉన్నాయని తెలిపారు. ప్రతి అడుగులోనూ కూడా ఏ లబ్ధిదారులు మిగిలిపోకూడదు, ప్రతి ఒక్కరికీ కూడా మంచి జరగాలి. ఎవ్వరూ కూడా ఇబ్బందులు పడకూడదని ఎప్పుడూ లేని విధంగా వాలంటీర్ - సచివాలయ వ్యవస్థను గ్రామస్థాయిలో తీసుకు వచ్చాం. ఆదివారమైనా, పండుగైనా సరే ఒకటో తారుఖీన చిక్కటి చిరునవ్వుతో పెన్షన్‌ను ఇంటివద్దే ఇచ్చే పరిస్థితిని, మార్పును తీసుకురాగలిగాం. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఈ మార్పును తీసుకురాగలిగాం. ఈ మార్పును ఎలా తీసుకురాగలిగామన్నది ప్రతి గడపకూ తెలియజేయాల్సిన అవసరం ఉంది" అని సీఎం పేర్కొన్నారు. జనవరి 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామిని, అలానే జనవరి 23 నుంచి 31 వరకు ఆసరా కార్యక్రమం జరుగుతుందని సీఎం తెలిపారు. అలానే వైఎస్సార్ చేయూత కార్యక్రమం ఫిబ్రవరి 5 నుంచి 14 వరకూ కొనసాగుతుందని, ఈ కార్యక్రమాలను ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. అలానే 66,34,742 మందికి రూ.1968 కోట్లకు పైగా పెన్షన్ల రూపంలో అందుతాయని సీఎం తెలిపారు. పెంచిన పెన్షన్ల అందించే కార్యక్రమం 8 రోజుల పాటు జరగనుందని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సీఎం పేర్కొన్నారు. అంతేకాక పలు అంశాలపై సీఎం జగన్ కలెక్టర్లతో ప్రస్తావించారు.

# సత్తెనపల్లిలో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దిష్టిబొమ్మ దగ్ధం..!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కా రానికై శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సత్తెనపల్లి ప్రాజెక్టు అధ్యక్షులు సుజాత అన్నారు. ఈ మేరకు అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక తాలూకా సెంటర్లో ఏర్పాటు చేసిన సమిష్ శిబిరాన్ని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పల్నాడు జిల్లా అధ్య క్షులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయమైన పోరాటానికి తాను సంపూర్ణ మతం తెలుపుతున్నామని అన్నారు. సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, డివైఎఫ్ఐ జిల్లానాయకులు జడరాజ్ కుమార్లు సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం స్థానిక తాలూకా సెంటర్లో బొల్లా బ్రహ్మనాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో సత్తెన పల్లి ప్రాజెక్టు కార్యదర్శి ఎం.అహల్య, సెక్టార్ లీడర్లు భవాని, ధనలక్ష్మి, చాముండేశ్వరి,పద్మ, జ్యోతి, అంజలి పాల్గొన్నారు.

# మంత్రి అంబటిని మార్చండి..కొత్త అభ్యర్థిని ప్రకటించండి

### అధినాయకత్వానికి విన్నపం...!?



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి అంబటి రాంబాబుని తక్షణమే మార్చి....కొత్త అభ్యర్థిని ప్రకటించాలని నియోజకవర్గ పరిధిలోని సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. గురువారం వారు రీజనల్ కో-ఆర్డినేటర్ విజయసాయిరెడ్డిని కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు. 13 సంవత్సరాలుగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలను మంత్రి అంబటి పూర్తిగా పక్కన పెట్టి, భజనపరులకు వత్తాసుపలుకుతున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు.

అంతేకాక కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం.. గ్రామాల్లో గ్రూపులు చేసి కార్యకర్తలను వేధిస్తున్నారని వాపోయారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల మనోభావాలకు అనుగుణంగా రానున్న ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా అంబటిని మార్చి, కొత్త వారికి అవకాశం ఇవ్వాలని విజయసాయిరెడ్డికి అందజేసిన వినతిపత్రంలో వారు పేర్కొ న్నారు. వినతిపత్రాన్ని అందచేసిన వారిలో పెద్దమక్కేన ఎంపీటీసీ యాంపాటి విజయ కుమారి కోటిరెడ్డి, అబ్బూరి ఎంపీటీసీ యార్లగడ్డ అలేఖ్య కృపాకర్‌రావు, నందిగం ఎంపిటిసి సయ్యద్ సీమ రఫీ, పాకాలపాడు ఎంపీటీసీ కాల్వపల్లి రమేష్‌రెడ్డి, గోగులపాడు సర్పంచ్ గుంజి భూలక్ష్మి విజయ్, గుడిపూడి ఎంపీటీసీ వజ్రాల రోసిరెడ్డి, కొమెరపూడి సర్పంచ్ కొరివి అనిల్, కొమెరపూడి ఎంపీటీసీ సంకటి మహేంద్ర, కొమెరపూడి మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి భాస్కర్ రెడ్డి, సత్తనపల్లి పట్టణం 11వ వార్డు కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్ లు వున్నారు.

## గ్రామ సచివాలయంలో ఓటర్లకు అవగాహన



నూజెండ్ల మేజర్‌న్యూస్: మండలంలోని పుచ్చనూతల పంచాయతీ పరిధిలోని రవ్వవరం గ్రామంలోనీ గ్రామ సచివాలయంలో ఓటర్లకు వీఆర్వో పద్మ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటు వేసే విధానంపై ఓటర్లకు వీఆర్వో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.